సూపర్ సిక్స్ హామీలు నమ్మొద్దు

- ఓటమి భయంతోనే టీడీపీ అలజడి సృష్టిస్తోంది
- ప్రజలు వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలి
- ఎమ్మెల్యే అనంత పిలుపు
- 33వ డివిజన్‌లో కొనసాగిన 'ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ'



నాయక్ నగర్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం కార్పొరేషన్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అనంతపురం నగరంలో ప్రశాంత వాతావరణం కల్పించాం. సూపర్ సిక్స్ హామీల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న చంద్రబాబు నాయుడు మాటలను ఎవరూ నమ్మొద్దు. ఓటమి భయం పట్టుకున్న టీడీపీ.. నగరంలో అలజడి వాతావరణం సృష్టించి దాడులకు పాల్పడుతోందని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని 33వ డివిజన్‌లో ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ కార్యక్రమం చేపట్టారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నియోజకవర్గంలో చేసిన సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వంలో వర్గపోరుతో నగరంలో అలజడి వాతావరణం ఉండేదన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఎప్పుడైనా అటువంటి పరిస్థితులను చూశారా? అని ప్రశ్నించారు. స్వేచ్ఛాయుతంగా అందరూ సంతోషంగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందేలా సంక్షేమాన్ని అందించడం జరిగిందన్నారు.

రూ.వేల కోట్లలో సంక్షేమం, అభివృద్ధి

వైఎస్సార్‌సీపీ పాలనలో రూ.2,304 కోట్ల సంక్షేమం, రూ.1,045 కోట్ల అభివృద్ధి చేశామన్నారు. అమ్మ ఒడి రూ.93.39 కోట్లు, విద్యా దీవెన-వసతి దీవెన రూ.73.59 కోట్లు, వైఎస్సార్ చేయూత రూ.89.98 కోట్లు, వైస్సార్ ఆసరా రూ.77.36 కోట్లు, వైఎస్సార్ పింఛన్ కానుక రూ.403.98 కోట్లు, కాపు నేస్తం రూ.9.77 కోట్లు, ఈబీసీ నేస్తం రూ.11.78 కోట్లు, సున్నావడ్డీ రూ.16.98 కోట్లు, వైఎస్సార్ బీమా రూ.6.06 కోట్లు, సీఎం రిలీఫ్ ఫండ్ రూ.10.04 కోట్లు ఎస్సీ, ఎస్టీలకు ఫ్రీ కరెంటుకు రూ.5.27 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. రూ.311 కోట్లతో అర్బన్ లింక్ రోడ్లు, రూ.90 కోట్లతో గుత్తి రోడ్డు,ఎస్ క్యాప్ ఫైనాన్స్ కమిషన్ నిధులు రూ.68.72 కోట్లు, నగరపాలక సంస్థ సాధారణ నిధులు రూ.49.50 కోట్లు, రూ.19 కోట్లతో వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సీఎం ప్రత్యేక నిధులు రూ.25 కోట్లు, రూ.41 కోట్లతో రుద్రంపేట పంచాయతీ, రూ.43 కోట్లతో ఏ నారాయణపురం, రూ.16 కోట్లతో రాజీవ్ కాలనీ, రూ.25 కోట్లతో అనంతపురం రూరల్‌లో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు.

ఎమ్మెల్యేకు ఘన స్వాగతం..

33వ డివిజన్‌లోని కృపానంద నగర్, నాయక్ నగర్‌లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఇంటింటికీ వైఎస్సార్ సీపీ ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ సాకే చంద్ర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అనంతకు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. మహిళలు గుమ్మడి కాయలతో దిష్టి తీశారు.

రుణమాఫీ పేరుతో మోసం..

2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని మోసం చేశారు. ఇప్పుడు సూపర్ సిక్స్ హామీల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న చంద్రబాబు నాయుడు మాటలను ఎవరూ నమ్మవద్దని ఎమ్మెల్యే అనంత పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేయర్ వసీం, పార్టీ అనంతపురం, హిందూపురం నియోజకవర్గాల డిప్యూటీ రీజినల్ కో–ఆర్డినేటర్ రాగే పరుశురాం, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, టీటీడీ బోర్డు సభ్యుడు అశ్వర్థ నాయక్, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, మార్కెట్ యార్డు చైర్మన్ ఫయాజ్, వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, పార్టీ జోనల్ ఇన్‌చార్జ్‌లు రమేష్‌గౌడ్, రిలాక్స్ నాగరాజు, జేసీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ వెన్నం శివారెడ్డి, కార్పొరేటర్లు సాకే చంద్రశేఖర్, కమల్‌భూషణ్, బాలాంజనేయులు, సాకే చంద్రలేఖ, లీలావతి, సుజా, అనుబంధ సంఘాల అధ్యక్షులు శ్రీదేవి, ఎగ్గుల శ్రీనివాసులు, డైరెక్టర్ శోభారాణి, నాయకులు అమర్‌నాథ్ రెడ్డి, అనిల్‌కుమార్ గౌడ్, రాధాకృష్ణ, గుజరీ వెంకటేష్, పెన్నోబులేసు, సూర్యప్రకాష్ రెడ్డి, మిద్దె నగేష్, శీన, సత్యనారాయణ, సురేంద్రరెడ్డి, కోనారాజారెడ్డి, మహానందరెడ్డి, షాను, తసీష, బాబాజీ, అంజలి, ఉష, శోభాబాయి, ఎం.ఉష, పోతులయ్య, గౌస్‌బేగ్ పాల్గొన్నారు.

ఫ్యాన్‌కు మెజార్టీ పెరగాలి



ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి హారతులు పడుతున్న మహిళలు



వైఎస్సార్‌సీపీ పార్టీ శ్రేణుల సంబరాలు

- గతంలో ఎప్పుడూ లేని విధంగా రూరల్ మండల అభివృద్ధి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాప్తాడురూరల్: ఈ ఎన్నికల్లో ఫ్యాన్‌కు మెజార్టీ పెరగాలి. గతంలో ఎప్పుడూ లేని విధంగా రూరల్ మండలం అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం అనంతపురం రూరల్ మండలం ఆకుతోటపల్లి, పాములాయి, సోములదొడ్డి, ఎస్‌ఎస్ కుంట, కొడిమి, పాపంపేట, కక్కలపల్లికాలనీ, అలమూరు పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. రూరల్ మండలానికి పరిటాల కుటుంబం ఏమి చేసిందో ఆలోచించాలన్నారు. వైఎస్సార్‌సీపీ వచ్చిన తర్వాత దౌర్జన్యాలు, కబ్జాలు, దొమ్మిలు, హత్యలు, దుర్మార్గాలు లేవన్నారు. టీడీపీ హయాంలో దొడ్లు ఆక్రమించుకుని, మరుగుదొడ్ల బిల్లులూ వదలలేదన్నారు. ధర్మవరంలో మతతత్వ బీజేపీని గెలిపించాలంటూ సునీత, శ్రీరామ్ అడుగుతున్నారన్నారు. ఇక్కడ మాత్రం మసీదుల్లో వెళ్లి కూర్చుని టీడీపీని గెలిపించమని అడగడం సిగ్గుచేటన్నారు. సునీత పదేళ్లు మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉండి కూడా రూరల్ మండలానికి కనీసం 500 ఇళ్లు ఇచ్చిందా? అని ప్రశ్నించారు. తాను వచ్చిన తర్వాత 5 వేలు ఇళ్లు తీసుకొచ్చానని గుర్తు చేశారు. 7 వేల ఇంటి పట్టాలిచ్చామన్నారు. అనంతపురం చుట్టూ విలువైన భూములు ఆక్రమించుకున్న వారికి పరిటాల కుటుంబం అండగా నిలిచిందన్నారు. కబ్జాదారులకు పరిటాల సునీత అడ్డాగా మారిందన్నారు. రూరల్ మండలంలో తాగునీటి ఇక్కట్లు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు. 31 గ్రామాలకు ప్రతి ఇంటికీ రోజూ 16 గంటల పాటు తాగునీటి సరఫరా చేసేందుకు రూ.110 కోట్లతో పీఏబీఆర్ డ్యాం నుంచి పైపులైను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

చంద్రబాబు మేనిఫెస్టోపై ఒకసారి ఆలోచించండి..

చంద్రబాబు చెప్పిన మేనిఫేస్టో అమలు చేయాలంటే ఐదేళ్లలో రాష్ట్ర బడ్జెట్ కంటే రూ.6 లక్షల కోట్లు అదనంగా కావాలన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెబుతున్నాడని.. అందుకోసం అదనంగా రూ.5 నుంచి 6 లక్షల కోట్లు కావాలన్నారు. మరి నిధులు ఎక్కడి నుంచి తెస్తాడు, అమలు సాధ్యమేనా? అనేది అందరూ ఒకసారి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్న చంద్రబాబు మాటలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు ఏది చెప్పినా మోసం, దగా, వంచన, వెన్నుపోటు అన్నారు.

ఎన్నికలు అయిపోగానే చాప చుట్టేస్తారు..

చంద్రబాబు అయిన కాటికి దోచుకుని ఎన్నికలు అయిపోగానే తన పార్టీని బీజేపీలోకి విలీనం చేసేసి వెళ్లిపోతారన్నారు. అస్తమిస్తున్న సూర్యుడు చంద్రబాబు అయితే ఉదయిస్తున్న సూర్యుడు జగనన్న అన్నారు. తాగునీళ్లు, రోడ్లు, ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణాల విషయంలో అనంతపురం నగరానికి ఏమాత్రం తీసిపోని విధంగా రూరల్ మండలాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా బోయ శాంత, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఐడీసీ మాజీ చైర్మన్ నలపరెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ గోపాల్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ యాదవ్, ఎంపీపీ వరలక్ష్మి, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్లు గోవిందరెడ్డి, రాధమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్లు శ్యాంసుందర్, జయచంద్రారెడ్డి, యూత్ మండల కన్వీనర్లు కిరణ్‌రెడ్డి, శ్రీనివాసులు, సర్పంచులు గురుప్రసాద్, లింగేశ్వరి, సుబ్బిరెడ్డి, తేజశ్విని, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌దత్తరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, వెంకటలక్ష్మి, వడ్డే శీనా, సందీప్‌యాదవ్, వెంకటేశ్వర్లు, గాయత్రిదేవి, నాయకులు కొడిమి పవన్, చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ శీనా, నాగరాజు, సి.రమేష్, మాదన్న, ఆకుల మునిశంకరయ్య, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, చంద్రమౌళి, శ్రీకాంత్, నరేంద్ర, నందీశ్వర్‌రెడ్డి, రాజు, నాగభూషణ, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా


టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

కనగానపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. ఆదివారం మండలంలోని కేఎస్ పాళ్యం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మాల పోలయ్య, అనిల్‌కుమార్, కమలమ్మ, సత్తార్ సాబ్, ఎరికల రామన్న, హరిజన ముత్యాలన్న, రామన్న, మంగలి వెంకటేశులు పార్టీని వీడారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరుడు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరితో పాటు గుంతపల్లి, కొండపల్లి గ్రామాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు బోయ నరసింహ, అరవింద్, కట్టుబడి పరమేష్ తదితరులు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండవాలు వేయించుకున్నారు. సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు మెచ్చి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు లాయర్ నాగన్న, ఎంపీటీసీ ఆది, సర్పంచ్ అంజినప్ప, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం



పెద్దకొండాపురంలో వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరుతున్న నాయకులు

రామగిరి: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలుపించుకుందామని ఎంపీపీ మీనుగ నాగరాజు, జెడ్పీటీసీ నాగార్జున, మండల కన్వీనర్ కర్రా హనుమంతరెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని పేరూరు, పెద్దకొండాపురం, ఎంసీ.పల్లి, నసనకోట, మాదాపురం, రామగిరి, పోలేపల్లి, కుంటిమద్ది, గంతిమర్రి పంచాయతీల్లోని గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలను చూడకుండా అందరికీ పథకాలు అందేలా సీఎం జగన్ చర్యలు తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచులు రాజేష్, నరేంద్ర, సిద్ధన్న, రామ్మూర్తి, చెన్నకేశవరెడ్డి, ఓబిరెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, జనార్ధన్, దాసరి మోహన్, రామాంజనేయులు, ఆదిరెడ్డి, జయచంద్రా రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మారుతీరెడ్డి, నర్సిరెడ్డి, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు బహిరంగ సభ

రాప్తాడు: ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం చిన్మయనగర్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు పసుపుల హేమావతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభ ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు.

డివిజన్లలో విస్తృత ప్రచారం

అనంతపురం కార్పొరేషన్: ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రత్యేక చొరవతో నగరంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగింది. అభివృద్ధిని చూసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని మేయర్ వసీం నగర ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం 38వ డివిజన్‌లో ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన మేలును గుర్తు చేశారు. మేయర్ మాట్లాడుతూ.. ప్రధాన రోడ్లతో పాటు మారుమూలిన ప్రాంతాల్లో రోడ్లు, కాలువలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధి పడకేసిందన్నారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రత్యేక దృష్టితో నగరం నలుదిక్కులా అభివృద్ధి జరిగిందన్నారు. ప్రభుత్వాస్పత్రులను బలోపేతం చేసేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణను గెలిపించాలన్నారు. అదేవిధంగా నగరంలోని మిగితా డివిజన్లలో డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, కార్పొరేటర్లు, వైఎస్సార్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అనిల్‌కుమార్ రెడ్డి, కమల్‌భూషణ్, నాయకులు ఖాజా తదితరులు పాల్గొన్నారు.



38వ డివిజన్‌లో ఓటు అభ్యర్థిస్తున్న మేయర్ వసీం, తదితరులు

జగనన్నకు మద్దతుగా నిలవాలి

ఆత్మకూరు: జగనన్నకు అందరూ మద్దతుగా నిలవాలని మండల జేసీఎస్ ఇన్‌చార్జ్ వడ్డుపల్లి నరసింహారెడ్డి సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జగనన్నే ఎందుకు రాష్ట్రానికి అవసరం అనే కార్యక్రమంలో భాగంగా సచివాలయ కన్వీనర్లకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగనన్న కోసం సిద్ధం అనే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి పథకాలు పొందిన వారు తమ ఇష్ట పూర్వకంగా జగనన్నకు మద్దతు తెలిపేలా 96120 96120 నంబర్‌కు ఫోన్ చేయించాలన్నారు. ఇంటి యజమాని ఇష్టంతో ఇంటికి, ఫోన్‌కు స్టిక్కర్ అతికించి ఒక ఐడీ కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆ ఇంటికి అతనే స్టార్ క్యాంపియన్‌గా ఉంటారన్నారు. జగనన్న కోసం సిద్ధం కార్యక్రమంలో భాగంగా సార్వత్రిక ఎన్నికల వరకూ ప్రతి గడపకు తిరుగుతూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చంద్రశేఖర్‌రెడ్డి, కన్వీనర్ లక్ష్మీనరసింహులు, యూత్ కన్వీనర్ గూలి కొండారెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బాలపోతన్న, వైస్ ఎంపీపీ విజయ్, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకట్రాముడు, మల్లన్న, ఫణిరెడ్డి, వాసుదేవరెడ్డి, సద్దికూటి శివారెడ్డి, చిన్నారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, నాగేంద్ర, అతిక్‌రెడ్డి, మహేష్, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సచివాలయ కన్వీనర్లకు కిట్లను అందజేస్తున్న దృశ్యం

'అనంత'ను ఆశీర్వదించండి

అనంతపురం కార్పొరేషన్: ఈ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అనంత వెంకటరామిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు అనంత మాలతి, అనంత సువర్ణ, అనంత నవ్యతరెడ్డి, అనంత లిఖిత్ రెడ్డి తదితరులు అనంతపురం రూరల్, నగరంలోని పీటీసీ, తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. నగరంలో ఎన్నడూ లేని విధంగా జరిగిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. కోవిడ్ విపత్కర పరిస్థితులు, వరదల్లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తీసుకున్న చర్యలను గుర్తు చేసుకోవాలన్నారు. అనంతపురం టవర్ క్లాక్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ను అనతికాలంలోనే పూర్తి చేసి రాబోయే 50 ఏళ్ల వరకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో నగరం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.



ప్రచారం చేస్తున్న అనంత నవ్యత రెడ్డి

చిన్మయనగర్‌లో జోరుగా ప్రచారం

రాప్తాడు: ఈ ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు వెన్నపూస లోకేశ్వర్ రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని ప్రసన్నాయపల్లి పంచాయతీలోని చిన్మయనగర్, ఇందిరమ్మ కాలనీ, ఆటో నగర్‌లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్మయనగర్‌లో 70 సంవత్సరాలుగా వేయని జేఎన్‌టీయూ రోడ్డును ప్రకాష్ రెడ్డి వేయించారని తెలిపారు. అలాగే పంచాయతీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తారు రోడ్లు వేయించినట్లు గుర్తు చేశారు. మళ్లీ తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని గెలిపిస్తే ప్రసన్నాయపల్లి పంచాయతీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకట రెడ్డి, కర్ణ, విష్ణు కంచి రెడ్డి, కృష్ణా రెడ్డి, రమణా రెడ్డి, విజయ్ వర్ధన్ రెడ్డి, బోయ మనోహర్, భాగ్యమ్మ, రమాదేవి, ఉషా, కరుణ, బోయ శివ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్న నాయకులు

ప్రకాష్‌రెడ్డిని మరోసారి గెలిపించండి

ఆత్మకూరు: ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు. ఈ ఎన్నికల్లో మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారని వైఎస్సార్‌సీపీ నాయకురాలు తోపుదుర్తి నయనతారెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరులో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ప్రకాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను వివరించారు. అంతకుముందు తోపుదుర్తి నయనతారెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇస్తూ పూలు చల్లుతూ బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో కన్వీనర్ లక్ష్మీనరసింహులు, ఎంపీపీ హేమలత, యూత్ కన్వీనర్ కొండారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీలు నీలిమ, విజయ్, ఉప సర్పంచ్ తైదుల శివారెడ్డి, నాయకులు బాలపోతన్న, వాసుదేవరెడ్డి, మధు, నాగరాజు, ఫణిరెడ్డి, సద్దికూటి శివారెడ్డి, శ్రీధర్, ముత్యాలన్న, సుభద్రమ్మ, పార్వతమ్మ, మల్లన్న, అతిక్‌రెడ్డి, కొండారెడ్డి, రామాంజి, మహేష్, ఎర్రిస్వామి, మన్నూరప్ప, దామోదర్‌రెడ్డి, శ్రీరామ్, సుధీర్‌రెడ్డి, చిన్నారెడ్డి, గంగాధర్‌రెడ్డి, జయచంద్రా రెడ్డి, నాగభూషణం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, అంజినప్ప, నాగేంద్ర, లక్ష్మీనారాయణ రెడ్డి, గోపాల్, చిన్న అంజినప్ప ఓబీ టైలర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో ప్రచారం చేస్తున్న తోపుదుర్తి నయనతారెడ్డి

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేద్దాం

రాప్తాడు: ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ప్రతి పక్షాలను తరిమి కొడదామని వైఎస్సార్‌సీపీ సీనియర్ మహిళా నాయకురాళ్లు తోపుదుర్తి శైలజా రెడ్డి, గంగుల భానుమతి అన్నారు. ఆదివారం మండలంలోని పుల్లలరేవు, గొందిరెడ్డిపల్లి గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మి ఆ పార్టీకి ఓటు వేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లే అన్నారు. చంద్రబాబు చెప్పే మాటలు నమ్మవద్దని.. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే టీడీపీ నాయకులను నమ్మొద్దని సూచించారు. ఎన్నికల సమయంలో హామీలివ్వడం, గెలిచిన తర్వాత విస్మరించడం గతంలో చూశామన్నారు. ప్రస్తుతం అమలయ్యే సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. మంచి చేసే జగనన్న ప్రభుత్వానికి అండగా ఉందామన్నారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం మండల ఇన్‌చార్జి సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ రామాంజినేయులు, బీసీ సెల్ నాయకులు ఆది, మండల కన్వీనర్ శేఖర్, స్థానిక నాయకులు ఆదినారాయణ రెడ్డి, ఓబులేష్, అంజి, చిన్న ఓబిరెడ్డి, కొండా రెడ్డి, వెంకట్రామిరెడ్డి, పెద్ద బాబయ్య, చిన్న బాబయ్య, గిడ్డ మల్లన్న, మాబు పీరా, అబ్దుల్లా, శీనా, కేశవయ్య తదితరులు పాల్గొన్నారు.



పుల్లలరేవులో ఓటు అభ్యర్థిస్తున్న తోపుదుర్తి శైలజా రెడ్డి

ఆకట్టుకున్న రంగ ప్రవేశం

అనంతపురం కల్చరల్: శాస్త్రీయ నృత్యాలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. నగరానికి చెందిన శ్రీ నృత్య కళా నిలయం చిన్నారులు ఆదివారం రాత్రి శంకర మఠంలో రంగ ప్రవేశం చేశారు. నాట్యాచార్యులు సంధ్యామూర్తి శిక్ష బృందం అన్నమాచార్య త్యాగయ్య పురందరదాస కీర్తనలపై చక్కటి అభినయంతో నాట్యరీతులతో అలరించాయి. ఈ సందర్భంగా శంకర మఠం యాజమాన్యం, సంధ్యామూర్తి చిన్నారులను ఆశీర్వదించి గజ్జ కట్టి రంగ ప్రవేశం చేయించారు. కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీనిధి రఘు, సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



శాస్త్రీయ నృత్యం శిక్షణలో పాల్గొన్న చిన్నారులు

అనంత వెంకటరామిరెడ్డితోనే అభివృద్ధి

అనంతపురం రూరల్: ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డితోనే అనంతపురం నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాదిక్ వలి అన్నారు. ఈ ఎన్నికల్లో అనంత వెంకటరామిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాదిక్‌వలి, రుద్రంపేట ఎంపీటీసీ సభ్యురాలు మహబూబీ ఆధ్వర్యంలో ఆదివారం రుద్రంపేటలోని ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 101 టెంకాయలు కొట్టారు. అనంత వెంకటరామిరెడ్డి గెలుపునకు కోసం సమష్టిగా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షురాలు కృష్ణవేణి, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేష్‌నాయక్, తిరుపతినాయుడు, రాజునాయక్, లక్ష్మీనారాయణ, వెంకటరాముడు, మూర్తి, పరంధామ, బాలయ్య, సుభద్రమ్మ, అక్కమ్మ, నాగరాజు, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాధిక్ వలి

మూడో రోజు 651 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు

రాప్తాడు: పోస్టల్ బ్యాలెట్ ద్వారా 651 మంది ఉద్యోగులు మూడో రోజు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వినియోగించుకున్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగ సిబ్బందితో పాటు అందుకు సహకరించే ఉద్యోగేతర సిబ్బందికి సైతం ఈ ఏడాది పోస్టల్ బ్యాలెట్ ఓట్ల సౌకర్యాన్ని ఎన్నికల కమిషన్ కల్పించింది. అందులో భాగంగా పలువురు ఉద్యోగులు, అంగన్‌వాడీలు, ఇతర సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లను మండలంలోని ధర్మవరం పంగల్ రోడ్డులోని టీటీడీసీ కేంద్రంలో వినియోగించుకున్నారు. మొదటి రోజు శుక్రవారం 104 మంది ఉద్యోగులు, రెండవ రోజు శనివారం 532 మంది ఉద్యోగులు, మూడో రోజు ఆదివారం 651 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు.

వ్యవసాయ పరికరాల దగ్ధం



అగ్ని ప్రమాదంలో కాలిపోయిన పైపులు

చెన్నేకొత్తపల్లి: మండల పరిధిలోని న్యామద్దెల సమీపంలో రైతు హరికృష్ణ వ్యవసాయ పొలంలో ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగటంతో వ్యవసాయ పరికరాలు కాలిపోయాయి. ఈ ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు.. గుర్తు తెలియని వ్యక్తులు పశుగ్రాసానికి నిప్పు పెట్టడంతో రైతు హరికృష్ణ పొలానికి వ్యాపించాయి. విషయం తెలుసుకున్న రైతు హుటాహుటిన పొలానికి చేరుకున్నాడు. అప్పటికే 65 స్ప్రింక్లర్ పైపులు, స్టాటర్, 30 మీటర్ల కేబుల్ కాలి బూడిదయ్యాయి. సుమారు రూ.80 వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపాడు.

సర్పరూపుడికి పంచామృతాభిషేకాలు

ఆత్మకూరు: పంపనూరులోని సర్పరూప సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం విశేష పూజలు జరిగాయి. తొలుత స్వామి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు అనంతరం పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నవగ్రహ కాల సర్పదోష నివారణ రాహుకేతు హోమాలు నిర్వహించారు. అదే విధంగా ఆలయంలోని మంజునాథ స్వామి, పార్వతి దేవికి ప్రత్యేక పూజలు చేపట్టారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.